బూడి, బంగారము, వండి, పిరి నూలు, షేర్లలో ఫార్వర్డు, గాడీ వ్యాపారము నందు కొద్ది పెట్టుబడితో పెద్దవ్యాపారముతో మంచి లాభములకు యిగ్రేంది వారితో సంప్రతించుడు.
రాంనారాయన్ పొద్దార్ & కో.
431, మింటు వీధి, మదరాసు. జి. టి.
(H. O. Ha ham St., Fort, Bombay)
Phone : 4227. Grams ; 'KERPALU'

ఆంధ్రపత్రిక.

Usha HAIR OIL
JAYANT BROS. BOMBAY

316556

The Andhra Patrika, Madras. } Regd No. 1118. Vol. 33 THURSDAY 28th November 1946 No. 202 వెల ఒకఅణా { Founder: K.Nageswara Rao

ఐదుగురు భారతనాయకులతో లండన్‌రమ్మని వైస్రాయికి వైట్‌హాల్ పిలుపు

రాజ్యాంగసమస్యపై పునః సంభాషణలకు బ్రిటిష్ ప్రభుత్వ యత్నం

లండన్‌లో చిన్న రౌండ్‌టేబిల్ సభ

ఇద్దరు కాంగ్రెస్, ఇద్దరు లీగ్, ఒకసిక్కు ప్రతినిధులకు వైస్రాయి ఆహ్వానం

లండన్, నవంబర్ 26: భారతనాయకులను ఐదుగురిని వెంటబెట్టుకొని లండన్‌కు రావలసిందని బ్రిటిష్‌ప్రభుత్వం వైస్రాయి లార్డ్ వేవెల్‌కు ఆహ్వానం పంపినట్లు ఇక్కడ ఇండియాకార్యాలయంలో తెలుస్తున్నదని రాయిటర్ రాజకీయవిలేఖరి ఫ్రేజర్ వైటన్ వ్రాస్తున్నాడు ఈ ఐదుగురిలో ఇద్దరు కాంగ్రెస్ ప్రతినిధులు, ఇద్దరు ముస్లింలీగు ప్రతినిధులు ఒక సిక్కు ప్రతినిధి వుండవలెనని కూడా బ్రిటిష్‌ప్రభుత్వం ఆదేశించింది. డిసెంబరు 9-వ తేదీన ప్రారంభం కాబోతున్న భారత ప్రజాపరిషత్తు ప్రాతిపదికను చర్చించడమే లండన్‌లో సంభాషణలను జరపదలచడంయొక్క ఉద్దేశమనికూడా ఈ విలేఖరి తెలియజేస్తున్నాడు.

భారతప్రజాపరిషత్తులో తాము పాల్గొనబోవడం లేదని ముస్లింలీగు స్పష్టంగా ప్రకటించిన కారణంచేత చిక్కులు ఏర్పడినవనీ, అందువల్లనే లండనులో ఈ సమావేశాన్ని జరపవలసివచ్చిందనీ తెలుస్తున్నది.

రాయిటర్ రాజకీయ విలేఖరి ఈ విధముగా కూడా తెలియజేస్తున్నాడు బ్రిటిషుప్రభుత్వావద్దకుంచి వైస్రాయికి ఆహ్వానం వెళ్లింది ఈ ఆహ్వానాన్ని పురస్కరించుకొని వేవెల్ భారత నాయకులను ఐదుగురిని లండనుకు రావలసిందని ఆహ్వానిస్తున్నాడు వైస్రాయి ఎవరెవరిని ఆహ్వానిస్తున్నది పేరు ఇంతవరకూ ఇక్కడ బయటబడలేదు. ఏ కారణం చేతనైనా భారత నాయకులు లండను రావడానికి నిరాకరించినట్లయితే, బ్రిటిషు ప్రభుత్వంతో సంప్రతించడానికి వైస్రాయి ఒక్కడే విమానంలో బయలుదేరుతాడని కూడా తెలుస్తున్నది వేవెల్ లండనుకు త్వరలోనే కొన్ని రోజులలోనే ప్రయాణమవుతాడు. రాజ్యాంగ పరిషత్తు కార్యకలాపాన్ని ఫలప్రదంగా, లాభదాయకంగా సాగించడం ఎలా అనే విషయాన్ని గురించివైస్రాయి, భారత నాయకుల (వస్తే నట్లయితే) బ్రిటిషు మంత్రివర్గంతో చర్చిస్తారు.

బ్రిటిష్‌ప్రభుత్వం ఆదుర్దా

వైస్రాయి ఆహ్వానానికి భారత నాయకులు సమ్మతించేవరకూ ఇక్కడ సమాలోచనలు ఏ విధంగా జరుగుతాయో చెప్పడానికి వీలుండదు భారతదేశ వ్యవహారాలలో క్లిష్ట సంఘటన ఏర్పడిన ఈ సమయంలో భారతీయ నాయకుల అభిప్రాయాలను తెలుసుకోవడం అవసరమని బ్రిటిషు మంత్రివర్గం అతి ఆదుర్దా పడుతున్నట్లు తెలుస్తున్నది రాజ్యాంగ పరిషత్తు డిసెంబరు 9 వ తేదీన ఏవిధంగానైనా సమావేశమయేటట్లు చూడవలెనని కూడా బ్రిటిషు మంత్రివర్గం ఆదుర్దా పడుతున్నది కేంద్రప్రభుత్వ ప్రతినిధులను, వైస్రాయిని లండనులో జరపదలచిన రౌండ్‌టేబుల్ సభకు రావలసిందని బ్రిటిషు ప్రభుత్వం ఆహ్వానించడమె ఈ ఆదుర్దాకు నిదర్శనం.

లీగ్-కాంగ్రెస్ ఏకీభవిస్తేనే అధికారం మార్పు?

భారతదేశ ప్రజాప్రతినిధులు నూతన రాజ్యాంగాన్ని రచించడానికి ఈ పద్ధతిలో చర్చించబోతున్న సమయం ఆసన్నమైంది భారతదేశ పరిపాలనాధికారాన్ని బ్రిటిషువారు ఈ రాజ్యాంగాన్ని బట్టే పూర్తిగా భారతీయులకు అప్పగించవలసివున్నది భారతదేశ రాజకీయపక్షాలలో ముఖ్యంగా రెండు ప్రధాన పక్షాలలో ఏకీభావం వుంటేనే పరిపాలనాధికారాన్ని భారతీయుల హస్తగతం చేయడానికి వీలవుతుందన్నది బ్రిటిషు ప్రభుత్వ విధానంలోని మూలసూత్రమని ఇక్కడి రాజకీయవర్గాలవారు అభిప్రాయపడుతున్నారు

రెండు రాజకీయపక్షాలలో ఒక ప్రధాన పక్షమైన ముస్లింలీగు ప్రతినిధులు పాల్గొనకుండానే రాజ్యాంగ పరిషత్తు తన కార్యక్రమాన్ని సాగించినట్లయితే, పరస్పరాంగీకారంతో పరిష్కారాన్ని సాధించవలెనే నియమానికి నీళ్లు వదిలినట్లవుతుంది.

భారత ప్రతినిధులు భారతదేశానికి స్వతంత్ర రాజ్యాంగాన్ని తయారుచేసుకోబోతున్న ఈ సమయంలో ఉభయపక్షాల మధ్య ఏకాభిప్రాయాన్ని సాధించడం ఎంతైనా అవసరమని బ్రిటిషు ప్రభుత్వం స్పష్టంగా ఉద్దేశపడుతున్నది.

లండన్‌లో ఈవిధంగా ఒకచిన్న రౌండ్‌టేబుల్ సమావేశాన్ని జరపవలెనని బ్రిటిషుప్రభుత్వం సంకల్పించడం అమాత్యత్రయ రాయబారానికి సహజ పర్యవసానమేనని ఇక్కడి పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఉభయపక్షాల ప్రతినిధులు బ్రిటనుకువచ్చినట్లయితే భారతదేశంలో ప్రస్తుతం ఏర్పడిన విషమ వాతావరణాన్ని విస్మ

(2-వ పేజీ చూడుడు)

[‘ఆంధ్రపత్రిక’ ఢిల్లీ విలేఖరి]

కేంద్రప్రభుత్వంలో పనిచేస్తున్న ఇద్దరు కాంగ్రెస్ మంత్రులను, ఇద్దరు లీగ్‌మంత్రులను తనతో లండన్ రావలసిందని వైస్రాయిఆహ్వానించాడు. కాంగ్రెస్‌వారు ఈ ఆహ్వానాన్నితోసిరాజన్నారని నమ్మకంగా తెలుస్తున్నది. ప్రస్తుత పరిస్థితిలో రాయబారాలు జరపవలసిన సమస్య ఏదీలేదని కాంగ్రెసునాయకుల వాదన. రాయబారాలను పునః ప్రారంభించడమనునే బోనులో తాము చిక్కుకోదలచలేదని కాంగ్రెస్‌వారు చెబుతున్నారు. ప్రజాపరిషత్తులో తాము పాల్గొనబోవడంలేదని జిన్నా ప్రకటించాడు కాబట్టి ఇది కేవలం వైస్రాయి, ముస్లింలీగు పరిష్కరించుకోవలసిన చిక్కేననీ ఈ సమస్యతో తమకు ఏవిధమైన సంబంధమూ లేదని కాంగ్రెస్‌వారు వాదిస్తున్నారు. కాబట్టి వైస్రాయి, ఇద్దరు లీగుమంత్రులు మాత్రము లండను వెళ్లుతారేమో.

అమాత్యత్రయం మే 16-వ తేదీన ప్రకటించిన రాజ్యాంగ పథకాన్ని ఏవిధంగానైనా ఆచరణలోకి తీసుకురావలెనని వైస్రాయి వేవెల్ విశ్వప్రయత్నం చేస్తున్నాడు. భారతదేశంలోని వివిధపక్షాల వైఖరికి సంబంధించిన వివరాలన్నిటినీ లార్డ్‌వేవెల్ బ్రిటిష్ మంత్రివర్గానికి అందజేసినట్లు తెలుస్తున్నది. జిన్నావద్ద లిఖిత పూర్వకమైన హామీతీసుకొనక పోవడం వైస్రాయిదే తప్పు అని కాంగ్రెస్ వర్గాలవారు వాదిస్తున్నారు. అమాత్యత్రయ రాజ్యాంగ పథకాన్ని ముస్లింలీగ్ ఆమోదించలేదని జిన్నా ఖండితంగా ప్రకటిస్తున్నప్పటికీ, దాన్ని ఖండించకపోవడంకూడా వైస్రాయి తప్పేనని కాంగ్రెస్‌వారు అభిప్రాయపడుతున్నారు. వేవెల్ మౌనంవహించడంవల్ల జిన్నా వాదనతో ఏకీభవిస్తున్నట్లే భావించవలసి వస్తున్నది. బొంబైతీర్మానాన్ని ఉపసంహరించే ఉద్దేశం తమకేమాత్రంలేదని జిన్నా స్పష్టపరచినందువల్ల రాజ్యాంగపరిషత్తుకు సంబంధించిన వ్యవహారంలో సంపూర్ణ ప్రతిష్టంభనే ఏర్పడింది. రాజ్యాంగసమస్యపై రాయబారాలను పునఃప్రారంభించడం అవసరమని లీగ్‌వర్గాలు కోరుచున్నవి. కాంగ్రెస్ వర్గాలవారు ఇదిఏమాత్రం పనికిరాదని వాదిస్తున్నారు ఈప్రతిష్టంభనపై సమాలోచనలు జరపడానికి బ్రిటిష్ ప్రభుత్వం వైస్రాయిని లండన్ రావలసిందని పిలిచింది. కేంద్రప్రభుత్వ ఆర్థికసభ్యుడు లియాకత్ ఆలీఖాన్‌గారితో లార్డ్‌వేవెల్ దీర్ఘసంభాషణ జరిపాడు. జిన్నాతో సంప్రతించడానికి లియాకత్ ఆలీఖాన్‌గారు కరాచీవెళ్లారు. లార్డ్ వేవెల్ ఈవారాంతాన గాని, వచ్చేవారం ప్రారంభంలోగాని లండన్‌కు ప్రయాణమవుతాడు.

లీగ్ వైఖరి

జిన్నాప్రకటన

కరాచి నవంబరు 27: రాజ్యాంగ పరిషత్తుకు సంబంధించిన విషయాలను బ్రిటిషు మంత్రివర్గమువారితో చర్చించేటందుకు బ్రిటిషు దేశానికి తాత్కాలిక ప్రభుత్వ సభ్యులను రమ్మని ఆహ్వానించిన సందర్భములో ముస్లిము లీగువారి అభిప్రాయాన్ని మహమ్మదాలీ జిన్నా రేపటిదినము తెలియచేస్తాడని తెలుస్తు ఉన్నది.

ఈ విషయము జిన్నాతో చర్చించేటందుకు నిన్నటిదినము సాయంత్రము విమానములో ఢిల్లీనుంచి లియాకత్ ఆలీఖాన్ కరాచీ వచ్చినాడు. ఈ రోజు ఉదయము ఈ నాయకులు ఉభయులన్నూ అరగంట సేపు మాట్లాడుకొన్నారు. ఈ రోజు పదకొండుగంటకు విమానములో లియాకత్ ఆలీఖాన్ కరాచీనుంచి ఢిల్లీవెళ్లిపోయినాడు. ఆయన ఢిల్లీ చేరగానే స్థితిగతుల పరిణామాన్ని ఈ రోజు రాత్రి తిరిగి జిన్నాకు తెలియచేస్తాడనీన్నీ రేపటిరోజున పార్టీవైఖరిని జిన్నాప్రకటిస్తాడనీన్నీ తెలుస్తూ ఉంది.

ఐక్యరాజ్యసభలో నికలస్ అసందర్భ ప్రసంగానికి శ్రీమతి విజయలక్ష్మి సమాధానం

న్యూయార్క్, నవంబరు 26: నేషనల్ మైత్రీసంస్థ పొలిటికల్ లీగల్ కమిటీల సమష్టిశాఖలో భారత రాయబారవర్గ నాయకురాలగు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ సతి డ. ఆఫ్రికాప్రతినిధి హీబన్ కొలాస్‌గారి ఉపన్యాసమునకు ఘాటైన సమాధాన మొసంగెను.

భారతీయులమత సాంఘికాచారములను డ. ఆఫ్రికాప్రతినిధి పరిహసించుటయు, అన్యమతములవారి యెడల అసహనభావము వెలిబుచ్చుటయు, హిందూ దేవాలయములు మహమ్మదీయ మసీదులు ప్రభుత్వప్రత్యక్షతతో నిర్వహింపబడుచున్నవని వ్యంగ్యముగా చెప్పుటయు భారత రాయబారవర్గము వారి మనసులను నొప్పించెనని ఆమె చెప్పెను. బహు భార్యాత్వమును గూర్చి గూడ నికొలాస్ ప్రస్తావించెనని చెప్పుచు బహు భార్యాత్వము క్రమలీయున్నది ఒక్క ప్రాచ్యఖండములో మాత్రమేకాదని, అదిగాక సభవారియెదుట విచారణలోనున్న విషయమునకును బహుభార్యాత్వమునకును యెట్టి సంబంధములేదని, లఘుత్వము ప్రదర్శించుటకును, కోపము కలిగించుటకును బుద్ధి పూర్వకముగా ఆయనయందు విషయమై ప్రస్తావించియుండునని ఆమె చెప్పెను ‘ఇప్పటి పరిస్థితులు పరిశీలింపబడుచున్నది. డ. ఆఫ్రికా కాదు. పాశ్చాత్యనాగరికత ఆ మూలాగ్రముగా పరిశీలింపబడుచున్నది’ అని డ. ఆఫ్రికాప్రతిధి చెప్పిన వాక్యములతో భారత రాయబారవర్గ మేకీభవించుచున్నదని చెప్పి ఆమె యిట్లనెను. ‘పాశ్చాత్య నాగరిక జాడ్యాధిక్యతపై ఆధారపడిపోవుచున్నదా? లేక రంగుభేదము నాధారముచేసికొని మానవులను మానవులను మధ్యకల్పింపబడిన భేదములు తొలగింపబడి, న్యాయమునకు సమానత్వమునకు అందరు అర్హులుగా భావింపబడబోవుచున్నారా? అనువిషయము యిచ్చటనిధారణలో నున్నది. మనకు మార్గము చూపుటకు మిత్రసంస్థలేక పోయినప్పటికి ప్రధానములను మర్యాదలకును, మానవజాతికు అంతర్జాతీయ సంబంధములలో లిఖితపూర్వకముగా లేని చట్టములను రక్షింపవలసిన అవసరము వుండనేయుండును. వానిని నిర్వచించ బనిలేదు. నాగరికులను చెప్పకొను వారి కందరికి యిది తెలిసియేయున్నది.

క్రైస్తవ నాగరకతను రక్షించుటకే డ. ఆఫ్రికా వివిధ జాతులయెడల యిట్టి నిధానమును అవలంబించుచున్నది.’ అని నికోలాస్ చెప్పినమాటల విషయమై శ్రీమతి పండిట్ ప్రస్తావించుచు, నికొలాస్ క్రైస్తవమతమునుగూర్చి ధర్మోప

(2వ పేజీ చూడుడు)

“ఇది వ్యవహారాన్ని తిరిగి మొదటికి తీసుకురావడమే”

వైస్రాయి ఆహ్వానం ఎడల కాంగ్రెస్‌వర్గాల విముఖత

న్యూఢిల్లీ, నవంబరు 26: బ్రిటిష్‌ప్రభుత్వం లండన్లో ఏర్పాటు చేయదలచిన చర్చలకు, తాత్కాలిక ప్రభుత్వ సభ్యులైన పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్ లియాకత్ ఆలీఖాన్, సర్దార్ బలదేవ సింగ్‌గారలన్నూ, జిన్నాగారున్నూ ఆహ్వానింపబడినారని అనుకుంటున్నారు.

వైస్రాయి పైనచెప్పిన నలుగురు తాత్కాలిక ప్రభుత్వ సభ్యులనూ ఇవాళ కలుసుకున్నాడు; ఈ ఇంటర్వ్యూలలోనే వైస్రాయి వారిని లండన్‌కు ఆహ్వానించి ఉండాలి; లియాఖత్ ఆలీఖాన్‌గారు వైస్రాయితో మాట్లాడివచ్చిన వెంటనే, జిన్నాతో సంప్రతించడానికి కరాచీ బయలుదేరి వెళ్లారు.

లండన్ చర్చలకు రావలసిందిగా వైస్రాయి నాయకులకు ఆహ్వానాలు అందజేశాడన్న వార్త మొట్టమొదటిసారి విన్నప్పుడు, లీగువర్గాలలో వైస్రాయి ఆహ్వానాన్ని స్వీకరించాలనే అభిప్రాయమే ద్యోతకమైంది. లీగు తాత్కాలిక ప్రభుత్వంలో చేరకపూర్వం జిన్నా బొంబాయిలో సెప్టెంబర్లో ఒక పత్రికా ప్రతినిధుల సమావేశమందు ఉపన్యసిస్తూ చెప్పిన మాటలను ఈ సందర్భంలో గుర్తు చేస్తున్నారు. జిన్నా ఆ సమావేశంలో చెప్పిన మాటలిని:—

“లండన్లో మళ్లీ మొదట్నుంచీ రాయబారాలు ప్రారంభించ దలచామనీ, నాకు ఇతరపక్షాల తరఫునవచ్చే రాయబారులతో సమానమైన హోదా ఇవ్వబడగలదనీ, చెప్పి నన్ను బ్రిటిషుప్రభుత్వం లండన్ రమ్మనమని ఆహ్వానించి నట్లయితే, నేను అంగీకరిస్తాను.”

లియాఖత్ ఆలీఖాన్ ఢిల్లీకి రేపు తిరిగి వస్తాడని అనుకుంటున్నారు. లండనులో ఈయీ విషయాలనుంచి చర్చించవలసి ఉంటుందని నిమ్మర్వగా నిర్దేశింపబడలేదనీ, మూడునెలలపాటు అనిశ్చితంగా రాయబారాలుజరిపి కాంగ్రెసు అమాత్యపథకంలోని దీర్ఘకాల ప్రణాళికనూ, తాత్కాలిక ప్రణాళికనూ సమగ్రంగా ఆమోదించినతరువాత, ఇప్పుడు వ్యవహార మంతా మళ్లీ తిరగబోడడం ఏ మాత్రమూ భావ్యంకాదనీ, ఇప్పుడు జరుగుతున్న ఈ ప్రయత్నమంతా వ్యవహారమును మళ్లీ మొదటికి తీసుకు రావడానికేనీ, కాంగ్రెసువర్గాలు అభిప్రాయపడుతున్నవి. రాజ్యాంగ పరిషత్తులో పాల్గొనని జిన్నా నిమ్మర్వగా చెప్పివేసిఉన్నందున అసలు రాయబారాలు జరపవలసిన అవసరమే లేదని కాంగ్రెసువారి అభిప్రాయం.

కాంగ్రెసువారు తమ అంత్య సమాధానాన్ని త్వరలోనే అందజేస్తారనీ, వైస్రాయిఆహ్వానాన్ని బహుశా తిరస్కరించడమే అవుతుందనీ, అనుకుంటున్నారు.

రాష్ట్రపతి ప్రస్తుతం ఢిల్లీలోనే ఉన్నాడు. కాంగ్రెసునాయకులు రాష్ట్రపతితో సంప్రదించినమీదట సమాధానం పంపిస్తారు.

ఈవిషయమై కాంగ్రెసువారు ఉత్తరాల ద్వారాగాని ఇతర విధంగాగాని గాంధీగారి అభిప్రాయం కూడా తెలుసుకోడానికి ప్రయత్నించ వచ్చును. సర్దార్ బలదేవసింగ్ కూడా కాంగ్రెసు చేసే నిర్ణయంతో ఏకీభవించ వచ్చును. కాంగ్రెసు, లీగు, సిక్కు ప్రతినిధుల సమాధానాలు వైస్రాయికి బుధ, లేక గురువారాల్లోగా అందవలసి యున్నది. వైస్రాయి ఈ వారాంతానికి లండన్ బయలుదేరి వెళ్తాడనుకుంటున్నారు.

ఆయితే, లండను సమావేశ ఫలితాలపై వేచుకొని ఉండకుండా, న్యూఢిల్లీలో అధికారులు యథాప్రకారంగా రాజ్యాంగపరిషత్తు సమావేశానికి సన్నాహాలు సాగిస్తున్నారు. రాజ్యాంగ పరిషత్తుసభ్యులకు వసతులకు కావలసిన ఇతర సౌకర్యములను ఏర్పాటు చేస్తున్నారు.

పరిషత్తు కార్యదర్శి అయిన హెచ్. వి. ఆర్. అయ్యంగారి సంతకంతో, రాజ్యాంగపరిషత్తు సభ్యులకు ఆహ్వానాలు లోగడనే పంపబడినవి. ఆహ్వాన పత్రాలలో ఉన్న విషయం ఇది:— “అమాత్యత్రయమున్నూ వైస్రాయియున్నూ 1946 మే 16 వ తేదీన చేసిన ప్రకటనలోని 21 వ పేరా ననుసరించి వివిధరాష్ట్రీయ శాసనసభలన్నూ రాజ్యాంగపరిషత్తుకు తమ ప్రతినిధులను ఎన్నుకొన్నవి. న్యూఢిల్లీలో రాజ్యాంగ పరిషత్తు సభాగృహమందు 1946 డిసెంబరు 9 న ప్రొద్దున 11 గంటలకు రాజ్యాంగపరిషత్తు ప్రథమ సమావేశ జరుగ నున్నది.

రాజ్యాంగ పరిషత్తు సభ్యులైన మీరు ఈ సమావేశమునకు హాజరుకావలెనని నేను వైస్రాయి ఆజ్ఞానుసారం మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.”

నెహ్రూ - వైస్రాయి సమావేశం

ఢిల్లీ, నవంబరు 26: ఈ ఉదయము కేంద్రప్రభుత్వ ఉపాధ్యక్షుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ వైస్రాయి లార్డు వేవెల్‌ను కలుసుకొన్నాడు.

మధ్యాహ్నం రక్షణశాఖా సభ్యుడు సర్దార్ బలదేవ్‌సింగ్ వైస్రాయిని కలుసుకొన్నాడు.

కాంగ్రెసు అధ్యక్షుడు ఆచార్య కృపలానీ ఇవ్వాళ మీరట్‌నుంచి ఇక్కడకు వచ్చారు.

“డాన్” పత్రిక వ్యాఖ్య

వైస్రాయి ఆహ్వానాల గురించి లీగు పత్రికయైన “డాన్” ఈ విధంగా వ్యాఖ్యానించింది:— “బ్రిటిషు ప్రభుత్వం అవలంబించిన ఈ చర్య ఆకస్మికమే అయినప్పటికీ ఇది చాలా సమయానుకూలమైనదనే చెప్పవలసియున్నది. భారతదేశంలో పరిస్థితి త్వరితగతిని విషమించిపోతున్నది.

బ్రిటిష్‌వారు భారతదేశాన్ని 200 ఏళ్ల నుంచి పరిపాలిస్తున్నారు, దేశంలో గడిచిన నాలుగు సెలలోనూ, ఈ రెండు శతాబ్దాలుగా జరగ నంత రక్తపాతం జరిగింది. దీనిని అరికట్టడానికి ధైర్యంగా గట్టిచర్య ఏదోచేయక తప్పదు, కాని బ్రిటిష్ ప్రభు

(2 వ పేజీ చూడుడు)

అమ్మకమునకు సిద్ధముగా వున్నవి
1947 డైరీలు.
1947 మస్‌ఫి రేడియోలు.
5 లేక 6 వాల్వు.
ఇంగ్లీషు పెన్నులు రు. 10-8 0
రబ్బరు దిండ్లు,
గ్యాసులైట్లు వగైరా.
విక్టరీ స్టోర్సు,
పోస్టుబాక్సు 59, — గుంటూరు.

గంటల పంచాంగం

వ్యయ సం॥ మార్గశిర శు॥ చవితి
1946 నం॥ నవం 28 గురువారం

సూ॥ చవితి ప 9-30 ఉ పా తె 5-10 వర్జ్యం ప 11-16 ల 1 4 కు

శు॥ పంచమి నవం 29 శుక్రవారం

సూ॥ పంచమి ప 11-57 ర్ 24 0 వర్జ్యం ప 9-36 ల 1'-22 కు

ఆంధ్రపత్రిక

వ్యయ సం॥ మార్గశిర శు॥ చవితి
గురువారము

బ్రిటిష్ ప్రభుత్వం కొత్త ఎత్తు

డిసెంబరు 9-వ తేదీన ప్రారంభము కానున్న రాజ్యాంగ పరిషత్తు సమావేశ ప్రాతిపదికను చర్చించుటకు లండన్ రావలసినదిగ బ్రిటిష్ ప్రభుత్వము భారత రాజప్రతినిధిని కోరియుండెను రాజప్రతినిధితో బాటు మరి అయిదుగురు భారతీయ నాయకులకు కూడ బ్రిటిష్ ప్రభుత్వము ఆహ్వానముల పంపియుండెను లండన్‌లో ఇప్పుడు ఇట్టి సమావేశము జరుపవలసిన అగత్యమేమో అధికారరీత్యా తెలియరాలేదు. ముస్లింలీగ్ సభ్యులు పరిషత్తును బహిష్కరించెదమని బెదరించుటవలన బ్రిటిష్ ప్రభుత్వము ఈ "రౌండ్ టేబిల్" సమావేశమును ఏర్పాటు చేయ సంకల్పించి యుండవచ్చును లేక జిన్నాగారు లోగడ ఇట్టి సూచనలను చేసియున్నందున వారిని తృప్తిపరచుటకు బ్రిటిష్ ప్రభుత్వము ఈవిధానమును అనుసరించి యుండవచ్చును

లోగడ జిన్నాగారు చేసియుండిన సూచనను బ్రిటిష్ ప్రభుత్వము అంగీకరించి వదలిన గత మార్చి మాసము మొదలు ఇప్పటివరకు జరిగిన వ్యవహారము నంతను రద్దుచేసి తిరిగి సరికొత్త పద్ధతిన రాయబారములను ప్రారంభింపవలసియుండును. లండన్ "డెయిలీ మెయిల్" పత్రిక విలేఖరికి తాను చేసిన ప్రకటన పూర్తిపాఠమును జిన్నాగారు సెప్టెంబరు 10-వ తేదీన వెల్లడి చేసిరి ఆ ప్రకటనలో ముస్లింలీగ్ అధ్యక్షులు ఇట్లు తెలిపిరి "పాకను శుభ్రముగ తుడిచివేసి తిరిగి మొదటినుండి ప్రారంభింపవలయును. వైస్రాయి ఇప్పుడు ఈవిధముగా ప్రవర్తించిన తరువాత నా విషయమై చెప్పుకొనుటకు నేను లండన్ పోదలచలేదు కాని బ్రిటిష్ ప్రభుత్వము సరికొత్త రాయబారము సాగించుటకు, ఇతర రాయబారులతో సమానహోదాలో నన్ను ఆహ్వానించిన, నేను ఆ ఆహ్వానమును అంగీకరింతును."

బ్రిటిష్ ప్రభుత్వమువారు సరికొత్త రాయబారముల సాగింపసంకల్పించిరా? మే16, మే 25, జూన్ 16వ తేదీ ప్రకటనలను రద్దు చేయనిశ్చయించిరా? లేకున్న 'రాజ్యాంగ పరిషత్తు సమావేశ ప్రాతిపదిక" చర్చించునిమిత్త మీ సమావేశమును ఎందులకేర్పాటు చేయవలసి వచ్చినది? భారత సమస్యా పరిష్కారమునకు తిరిగి సంప్రతింపులు జరుపవలసిన అగత్యమే వాస్తవముగ ఏర్పడినట్లైన సంప్రతింపులు లండన్‌లో జరుపుటవలన ప్రయోజనము లేదు. పాలస్తీనా, ఈజిప్టు రాయబారములైనట్లే ఈరాయబారములును విఫలముకావచ్చును. ఈపరిణామమును గ్రహించియే కావచ్చు కాంగ్రెస్ వారీ సమావేశ విషయమై అంత సుముఖముగ లేకుండిరి.

రాజ్యాంగపరిషత్తుఏర్పడికార్యక్రమము ప్రారంభమైన తరువాత పరిషత్తువ్యవహారము లో బ్రిటిష్ ప్రభుత్వమువారెట్టి జోక్యము కలిగించుకొనరని సర్ స్టాఫర్డ్ క్రిప్స్ ప్రభృతులు స్పష్టము చేసియుండిరి. మే 16వ తేదీ ప్రకటనమును అనుసరించి రాజ్యాంగ పరిషత్తు ఏర్పడినది. కాని కార్యక్రమము ప్రారంభమగులోపున బ్రిటిష్ ప్రభుత్వమువారు తిరిగి జోక్యము కలిగించుకొన నారంభించిరి. ఇది బ్రిటిష్ అమాత్య ప్రకటన పరతులకు భిన్నముగ నుండక పోవచ్చును గాని ప్రకటన తత్వము(స్పిరిట్)నకు విరుద్ధమని చెప్పకతప్పదు.

మార్చి 15వ తేదీన కామన్సు సభయందు బ్రిటిషు ప్రధాని అట్లీ ప్రకటనకును, తిరిగి ఈ మాసారంభమున బ్రిటిషురాజు పార్లమెంట్‌లో చేసిన ప్రసంగమునకును ఈవిధానము పూర్తిగ భిన్నముగ నున్నదనికూడ చెప్పవలెను.

బ్రిటిషు అమాత్య ప్రకటనాంశముల విశదీకరించుచు మే 16 వ తేదీన సర్ స్టాఫర్డ్ క్రిప్స్ పత్రికా విలేఖరుల సమావేశమున ఇట్లు ప్రకటించిరి: "రెండు మాసముల సంప్రతింపుల అనంతరము, ఎంతో కష్టపడి, విన్న విషయములను, చదివిన విషయములను శ్రద్ధగ పరిశీలించి మేము సబబైనది, ఉత్తమమైనది అనుకొనిన విషయములను ఈప్రకటనములో పొందుపరచితిమి. ఈ రాయబారము లన్నింటిని తిరిగి సాగించు ఉద్దేశము మాకులేదు. మేము సూచించిన పద్ధతిన పని చేసుకొని పోవుటకు మేము నిశ్చయించుకొంటిమి." భారతదేశము నుండి తిరిగిపోవుచు కరాచీలో "భారతనాయకుల సంప్రతింపుల నిమిత్తము లండన్ ఆహ్వానింతురా?"యని ఒకవిలేఖరి ప్రశ్నింపగ అట్టిది జరుగదని సర్ స్టాఫర్డ్ క్రిప్స్ జూన్ 29-వ తేదీన ప్రకటించి యుండెను.

సెప్టెంబరు 3-వ తేదీవరకు భారతరాజకీయ వ్యవహారములు ఇదే ధోరణిలో సాగుచుండెను. జులై ఆఖరున ముస్లింలీగ్‌వారు బ్రిటిష్ అమాత్యులమే 16, జూన్ 16-ప్రకటనలను తిరస్కరించెనుకనుక రాజప్రతినిధి కాంగ్రెసురాయకులను జూన్ 16-వ తేదీ ప్రకటన ప్రకారము తాత్కాలికప్రభుత్వ మేర్పాటు చేయకోరెను. ఆ ప్రకారము పండిట్ నెహ్రూ ప్రభుత్వమును ఏర్పాటుచేసెను. నాటినుండియు వైస్రాయి ముస్లింలీగ్‌ను కేంద్ర ప్రభుత్వములో చేర్చుటకు విశ్వప్రయత్నములుచేసి తుదకు గత మాసము 15-వ తేదిన అయిదుగురు లీగ్ ప్రతినిధులకు స్థానమిచ్చెను. అప్పటినుండియు ప్రభుత్వనిర్వహణము సాఫీగా జరుగుట లేదని యు, ప్రభుత్వరథ చక్రములతొలగించుటకై రాజప్రతినిధి ప్రయత్నించుచుండెననియు పండిట్ నెహ్రూ ప్రకటించి యుండెను.

మే 16వ తేదీ ప్రకటనమును అంగీకరింపని ముస్లిం లీగ్‌కు, తాత్కాలిక ప్రభుత్వమున ప్రవేశావ్రత కలదాయను విషయము నవివాదము ప్రారంభమైనది. జిన్నాగారు ఆవిషయమై తమకు హామీ ఇచ్చియుండెనని రాజప్రతినిధి పండిట్ నెహ్రూకు తెలిపియుండెను. కాని జిన్నాగారు మొన్న కరాచీలో మాట్లాడుచు తానట్టి హామీని ఇచ్చియుండలేదని 'రహస్యము'ను బయటపెట్టెను. అయినను ముస్లింలీగ్ విధానము జిన్నాగారి ప్రకటనలకు విరుద్ధముగనున్నది. ఆగష్టు 12వ తేదీన కాంగ్రెస్ తీర్మానమును విమర్శించుచు జిన్నాగారిట్లు ప్రకటించిరి: "బ్రిటిష్ అమాత్య పథకము, స్థిర పరిష్కారమునకు సంబంధించిన మే 16, 25 తేదీల ప్రకటనలు, తాత్కాలిక ప్రభుత్వమునకు సంబంధించిన ప్రకటన చేరియున్నవి. మొత్తము పథకములో ఈరెండును ప్రధాన భాగములు. ఇవి అవిభాజ్యము, పరస్పరాశ్రితములు." అట్టిసందర్భమున జిన్నాగారు ఒకభాగమును తిరస్కరించి రెండవ భాగమును మాత్రమెట్లు అంగీకరించిరి? కాంగ్రెస్ మే 16, 25 వ తేదీల ప్రకటనల అంగీకరించినది కనుక కాంగ్రెసును వదలి ముస్లింలీగ్‌తో తాత్కాలిక ప్రభుత్వమును ఏర్పాటుచేయ సాధ్యము కాదని వైస్రాయి స్పష్టము చేసిన పిమ్మటనె జిన్నాగారీ ప్రకటన చేసియుండిరి. అపోహలకు గాని, అపార్థములకుగాని ఆస్కారము లేదు. అయినప్పటికిని బ్రిటిష్ ప్రభుత్వమువారు ఇప్పుడు ప్రాతిపదికనె మార్చ సంకల్పించిరి. ప్రధాన రాజకీయపక్షముల ఆమోదములేనిది ఈ ప్రాతిపదికను మార్చుట సాధ్యమూ కాదు. ఈ ప్రాతిపదికను మార్చవలసిన అగత్యమూ లేదు. ముస్లింలీగ్ బ్రిటిష్ అమాత్యపథకమును పూర్తిగ అంగీకరించియుండెను. కాంగ్రెస్ కూడ ఆ పథకమును అంగీకరించెను. కనుక ప్రస్తుత సమస్య రాజ్యాంగపరిషత్తు ప్రాతిపదికకు గాని, ముస్లింలీగ్ అభ్యంతరములకుగాని సంబంధించినది కాదు. ఇంతకుమించిన ప్రబలకారణములున్నవి

ప్రపంచ రాజ్యసమితి యందు భారత రాయబారవైఖరి దక్షిణాఫ్రికా యూనియను ప్రభుత్వము విషయమున తాత్కాలిక కేంద్ర ప్రభుత్వ మనుసరించిన తీవ్రవిధానము, న్యూజిలాండ్ "ధర్మకర్తృత్వ ఒడంబడిక"కు భారతప్రతినిధి ప్రతిపాదించిన సవరణలు, ఇన్నింటిని మించిన రష్యా అనుకూలవైఖరి, వీటికితోడు పాలస్తీనా, ఈజిప్టుసమస్య పరిష్కారం కాకపోవుట వలన బ్రిటన్ తన భారత విధానమును మార్చుకొనవలసి వచ్చినది. అమెరికాలో రివ్లికను ప్రభుత్వ మేర్పడుటవలన బ్రిటన్, అమెరికాలు రష్యాతో ఘర్షణ పడవలసిన పరిస్థితులు ఏర్పడవచ్చునని బ్రిటిషు ప్రభుత్వము ఊహించియుండవచ్చును. జనవరిలో బ్రిటన్‌లో సంకీర్ణ మంత్రివర్గ మేర్పడవచ్చుననికూడ కొందరు తలంచుచుండిరి. అప్పటి వరకు భారతసమస్యను అనిర్ణయ స్థితితో నుంచుట శ్రేయస్కరమని బ్రిటిషుప్రభుత్వ మీ విధానమును అనుసరించి యుండవచ్చును.

కాంగ్రెస్ ఇట్టి కాలహరణ కార్యక్రమమును అంగీకరింతురని అనుకొనము. రాయబారములు అంత్యదశకు వస్తున్నసమయమున గాంధిజీ భవిష్యత్తు అగమ్యగోచరముగ, ప్రమాదభరితముగ నున్నదని హెచ్చరించి యుండిరి. అమాత్యరాయబారవర్గము సద్భావమునె శంకింపవలసిన పరిస్థితులు ఏర్పడినట్లుకూడ ప్రచ్ఛన్నముగ సూచించియుండిరి. నేటి సంఘటనలు గాంధిజీ హెచ్చరికకు అనుగుణముగనె యున్నవి. కాంగ్రెస్ నాయకులు ఈ వ్యూహము నచికుకొనక, భారత దేశ గౌరవప్రతిష్ఠలను కాపాడి, ప్రజలను స్వాతంత్ర్య మార్గాన నడుపుదురని ఆశించుచున్నాము.

వైట్ హాల్ పిలుపు

(1 వ పేజీ తరువాయి)

రించి ఒకరితో ఒకరు సుహృద్భావంతో సంప్రతించుకోడానికి వీలవుతుందనికూడా ఈ పరిశీలకులు భావిస్తున్నారు.

ప్రధానమైన నిర్ణయాలు

లండన్ సమావేశంలో అతి ప్రధానమైన నిర్ణయాలు జరగబోతున్నవని కూడా ఇక్కడ చాలామంది ఆశిస్తున్నారు. ఐదుగురు ముస్లింలీగు ప్రతినిధులు కేంద్ర ప్రభుత్వంలో చేరి సరిగా ఒక నెలరోజులైందనీ, లీగ్ సభ్యులు చేరడంవల్ల భారతదేశ చరిత్రలో ప్రప్రథమంగా ఒక మిశ్రమ ప్రభుత్వం ఏర్పడ్డదనీ బ్రిటిషు రాజకీయ వర్గాలవారు అంటున్నారు. ఈ మాసం రోజులూ అతి కఠినమైన పరీక్షా దినాలుగా పరిణమించినవని కూడా వీరి ఉద్దేశం. ప్రత్యక్షంగా పరిపాలనా బాధ్యతలను నిర్వహించడంలోనూ అత్యవసరమైన వివిధసమస్యలను పరిష్కరించడంలోనూ ఉభయపక్షాల ప్రతినిధు ఎంతవరకు కలసి మెలసి పని చేయుగలగలరో పరీక్షించడానికి వీలైంది. ఇంతేకాదు, ఈ మాసం రోజుల వ్యవధిలో రాజ్యాంగ పరిషత్తు పండేపుకుందో కాయేఅవుకుందో త్వరగానే తెలుసుకోడానికి అవకాశం సైతం దొరికిందని లండన్ రాజకీయ వర్గాలవారు అంటున్నారు.

పరస్పర విశ్వాసం

రాజ్యాంగ పరిషత్తు ఫలప్రదం కావడానికి ఉభయపక్షాలలో పరస్పర విశ్వాసం సమాధాన వైఖరి వుండడం అవసరమని ఇక్కడ భావించడ మవుతున్నది

బెంగాలు, బీహారు రాష్ట్రాలలో ఇటీవల జరిగిన తీవ్రకల్లోలాలు బ్రిటనులోని వివిధ రాజకీయ దృక్పథాలవారికి భయభ్రాంతిని కలిగించింది. భారతదేశమంతటా మతవైమనస్య పరిస్థితి పెచ్చుపెరిగిందనీ, కేంద్రప్రభుత్వకార్య కలాపాలకు సైతం ఈ పరిస్థితి ముప్పు తెచ్చేదిగా పరిణమించవనీ వీరు అంటున్నారు. భారత దేశ రాజకీయ నాయకులు స్పష్టపరిచిన విషయాలనుబట్టి, ప్రస్తుతమిశ్రమ ప్రభుత్వ స్థాపన ఫలితాలు ఆశాభంగంగా వున్నట్లు బోధపడుతున్నది.

రాజ్యాంగ పరిషత్తులో ముస్లింలీగు సభ్యులు పాల్గొన బోవడంలేదని స్పష్టపరస్తూ జిన్నా ఈమధ్యచేసిన ప్రకటనలూ, త్వరలో ఏదో ఒక పరిష్కారం లభ్యమైతేనే తప్ప, కేంద్రప్రభుత్వంలో ప్రతిష్టంభన అచిరకాలంలోనే ఏర్పడుతుంది సుమా అని పండిట్ నెహ్రూ మీరట్‌లో ఇచ్చిన ఉపన్యాసాన్నీ బ్రిటిష్ రాజకీయవర్గాలు శ్రద్ధగా పరికించినవి.

పరస్పర విరుద్ధమైన తీవ్రదృక్పథాలతో వున్న కాంగ్రెసు, ముస్లిములీగు నాయకుల విభేదాలను రాజీపడ్డ దాని వైస్రాయి వేవెల్ అనేకసార్లు చేసిన ప్రయత్నాలను కూడా బ్రిటిషు రాజకీయవర్గాలవారు జాగ్రతగా గమనించే వున్నారు. కాని, లార్డు వేవెల్ కృషి ఉభయ పక్షనాయకులనూ వారి వారి తీవ్రదృక్పథాలనుంచి మార్చలేక పోయింది.

ఉభయపక్షాలవారు కేంద్రప్రభుత్వము నుంచి ఒకరి నొకరు తరిమివేసుకోడానికి ప్రయత్నిస్తున్నారనే అభిప్రాయం కూడా బ్రిటనులో పాకిపోతున్నది. కాంగ్రెసు - ముస్లిములీగు ఇట్టి విరుద్ధ దృక్పథాలను ప్రదర్శించినంత కాలము కేంద్ర ప్రభుత్వము జయప్రదంగా పని చేయడానికి ఎలా వీలవుతుంది? భారతదేశానికి రాజ్యాంగ పరిషత్తు నూత్న రాజ్యాంగాన్ని ఏ విధంగా తయారు చేయగలగుతుంది? అని ఇక్కడి రాజకీయ వర్గాలవారు తరుచూ ప్రశ్నిస్తున్నారు.

అమాత్యత్రయం ప్రకటించిన రాజ్యాంగ పథకం భవిష్యత్తేమ టనే విషయాన్ని గురించే బ్రిటిషువారు ముఖ్యంగా ఆలోచిస్తున్నారు. ఫలితం లేకపోగూపో లభ్యమవుతుందని భావిస్తున్న ఈ సమయంలో ఏ కారణంచేతనైనా రాజ్యాంగ పరిషత్తు భగ్నమైనట్లయితే, అది నిస్సందేహంగా సర్వత్రా విషాద హేతువే అవుతుంది.

లార్డు వేవెల్ లండను వెళ్లినప్పుడు, బొంబాయి గవర్నరు సర్ జాన్ కాల్విన్లీ ఆయనస్థానే గవర్నరు జనరల్‌గా పని చేస్తారని తెలుస్తున్నది.

విజయలక్ష్మి సమాధానం

(1 వ పేజీ తరువాయి)

న్యాయము గానుండెనని, ఒకజాతి మరి యొకజాతిని తక్కువగా చూచుట కనుము

ఉభయ సిద్ధాంతములు తనకు తెలిసినంతవరకు క్రైస్తవమతములో లేవని, క్రీస్తు కొండపై గావించిన ధర్మోపన్యాసము నందలి సిద్ధాంతములకు క్రీస్తుకు పూర్వము అనేకవేల సంవత్సరములకు క్రిందటనే అనుష్ఠించుచుండిన భారతీయులయెడుట యిట్టి ధర్మపన్నములనే కరవుపెట్టుట కాలగతియని ఆమెచెప్పెను.

భారత భూమిలవియయమై నికోలాస్ గావించిన ప్రస్తుత ప్రసంగము విషయమై ప్రస్తావించుచు భారతీయులు తమ భావములను రెండు లిపులలో వ్రాయుచుగడుట వల్ల వారి స్వాతంత్ర్య హక్కుకెట్లు భంగము కలుగునని యడిగెను.

ఈ తరోత్తరా తిరిగి భారతదేశమునకు పంపివేయు మరతుపై భారతీయులు దక్షిణాఫ్రికాకు వలసవచ్చిరని. వారెన్నడు దక్షిణాఫ్రికాలో స్థిరపడకోర్వ లేదని దక్షిణాఫ్రికా ప్రతినిధి చెప్పినమాట భారతప్రభుత్వము భారతీయులను తలచ వెళ్లనిచ్చిన మరతులకు పంపూర్ణముగా గావిరుద్ధమని పండిట్ పతి చెప్పెను. భారతదేశమునందలి నిమ్నజాతులవారు ధనమార్జించుటకుగప్ప అవకాశముండునని, సుఖజీవనము జరుగు అవకాశముండునని తలచిరని దక్షిణాఫ్రికావల్లిరని నికోలాస్ చెప్పిన మాట సభ్యులారని తప్పుదోవలో పెట్టునదనెను. విద్యాసౌకర్యాలులేని భారతబాలురు దక్షిణాఫ్రికాలో 25 వేల మంది యున్నారనెను. దక్షిణాఫ్రికాలో జాతివిచక్షణలేదని, దేశఆదిమవాసి వైశ్యులు నడుపవచ్చును, న్యాయమూర్తి కావచ్చును అని నికోలాస్ చెప్పినదాని విషయమై ప్రస్తావించుచుమా, దక్షిణాఫ్రికాలో ఒక్కరైలు సైనను నడుపు దేశీయులు లేరని, దేశీయుడు న్యాయమూర్తి ఏకభోగా దేశీయులను మేజస్ట్రేటు ప్రాసిక్యూటర్లు, కోర్టు సహస్రాంలైతమలేరని ఆమె చెప్పెను.

దక్షిణాఫ్రికా ప్రభుత్వము అవలంబించు విధానమువల్ల ముందుతరములభారతీయులు భూమిసంపాదించుకొనవీలులేదా, మేమాత్రము చాలని రిజర్వులలో ఆఫ్రికనులు ప్రత్యేకింపబడినట్లే భారతీయులుచూడ ప్రత్యేకింపబడుదురని, భారతీయులు భూమిలేని పనివారు, నిపుణత్వము లేని కార్మికులు అనుదురని ఆమెచెప్పెను.

"ఆదేశములో భారతీయులుండుట హెచ్చిత్వ జాగరికతకు ఉద్రవకరమనిదక్షిణాఫ్రికావారు వాదించుచున్నప్పుడు వలసరాజ్యములు ఆధిపత్యమునకు భారతీయులు ఉపద్రవకరంగా నున్నారని వారి ఉద్దేశ్యము. నాగరికతకెట్టి ఉపద్రవము లేదు. తెల్లవారి ఆధిక్యతా సిద్ధాంతమునకు ఉపద్రవము వాటిల్లుచున్నది. తెల్లవారి ఆధిక్యతను రక్షించుట యనగా, యితరులపై ఒకానొక జాతికిగల ఆర్థిక ఆధిపత్యమును రక్షించుట యని అర్థము. ప్రపంచ భారతదేశముపై రెండువందల సంవత్సరములనుండి నెరపుచున్న రాజకీయ ఆధిపత్యము పాశ్చాత్యులజాతి, రంగు ప్రాచ్యజాతులు రంగు, జాతి కంటె యిక్కువ యను భావముపై ఆధారపడియుండలేదు. రాజకీయాధికారము దేశసౌభాగ్యమును కొల్లగొట్టుటకు సాధనముగా నుండెను. ఈ విధముగానే 80 లక్షల బరోపీయేతరులపై ఆర్థిక కంట్రోలును యథాపూర్వముగా నుంచుకొనుటకుగాను పాశ్చాత్య సాగరికతకు ముప్పు వాటిల్లుచున్నదను సాకును దక్షిణాఫ్రికావారు చెప్పుచున్నారు. ప్రభుత్వము దానిని కంట్రోలు చేయువారి అభిప్రాయమును ప్రతిఫలింపజేయుటకు దక్షిణాఫ్రికా గొప్ప ఉదాహరణము. నిష్పక్షపాతమగు ప్రభుత్వమునవది యొకటి లేదు. దక్షిణాఫ్రికా బరోపీయులకు వోటు పై సత్తయుండుట చేత వారు ప్రభుత్వమును కంట్రోలు చేయుచున్నారు. ఇట్టి పరిస్థితిలో వారికి బరోపీయేతరులపను మధ్యగల అంతము హెచ్చుట సహజమే అని శ్రీమతి విజయలక్ష్మి పండిట్ పతి చెప్పెను.

బ్రిటిషువారిపై గావించుచున్న పోరాటమునకు దోహదము కలుగుటకుగాను భారతీయులు దక్షిణాఫ్రికా యందలి తమ దేశీయుల విషయమై శ్రద్ధ వహించుచున్నారని కొలాస్‌గారు గావించిన ఆరోపణ విషయమై ప్రస్తావించుచు, ఒకానొక ప్రజలను స్వాతంత్ర్య పోరాటమునకు ఉత్సహించు శక్తులను అర్థము చేసికొనకపోవుట వల్ల నికోలాస్‌గారిట్లనిరని పండిట్ పతి చెప్పెను. దక్షిణాఫ్రికా భారతీయులను దక్షిణాఫ్రికా ప్రభుత్వము చూచుచున్న విధము భారతజాతికి అవమానమని భారతీయులు తలచుచుండిరని ఆమె చెప్పెను. ఈ సమస్యలలో గొప్ప సమస్య లిమిడియున్నవని మేము గ్రహించుచున్నాము. ఈ సమస్యల పరిష్కారముపై మానవ జాతిలో అధిక సంఖ్యాకుల భవిష్యత్తు ఆధారపడియుండును. ఉద్రేకమునకు, పక్షపాతమునకు మనము లోను గాకుండుదుము గాక! మనందరికి సమానముగా అపకీర్తి దెచ్చుటచ్చను సహృద్భావముతో తొలగింపబ్రయత్నించెదము గాక! అని చెప్పుచు పండిట్ పతి ఉపన్యాసము ముగించెను.

కాంగ్రెస్ విముఖత

(1 వ పేజీ తరువాయి)

త్వం తలపెట్టిన ఈ లండన్ సమావేశానికి సంబంధించిన వివరాలేవీ ఇంతవరకూ సరిగా తెలియనందున, వారు అవలంబించిన ఈదుర్యవర్తనల ఎంతవరకు ప్రయోజనముంటుందన్న విషయం ఇప్పుడు చెప్పజాలము.

ప్రస్తుత పరిస్థితిని ధైర్యసాహసాలతో ఎదుర్కొంటేనేగాని లాభంలేదు. బ్రిటిషు ప్రభుత్వంవారు ఇప్పుడు తలపెట్టిన పని పరిస్థితులకు కొంతవరకు అనుగుణంగానే ఉన్నది; బ్రిటిషు ప్రభుత్వం ఇంతవరకూ ప్రదర్శిస్తూ వచ్చిన దౌర్బల్యం అనేక ప్రమాదాలకు దారితీసింది; కాని ఇప్పుడు బ్రిటిషువారు తమ దౌర్బల్యాన్ని విడనాడి ఉన్నట్లే కనిపిస్తున్నది.

ఆయా పార్టీలు వైస్రాయి ఆహ్వానానికి అంగీకరిస్తవో లేదో మేము ఎరుగము, కాని, లీగుమాత్రం ఎప్పటిలాగా తనబుద్ధి కాశల్యాన్ని ప్రకర్షించగలదనే మా నమ్మకం. శాంతిని వాంఛించినట్లయితే, కాంగ్రెసుకూడా సహకారముగా ప్రవర్తించాలి. రెండు పెద్దజాతులయొక్క నాయకులన్నూ, వాస్తవిక పరిస్థితులకు సరిగ్గా చిత్తగిన విధముగా ప్రవర్తించగలరని దేశము ఆశించుచున్నది."

రాజ్యాంగపరిషత్ ప్రథమ సమావేశం

15 రోజులపాటు జరుగవచ్చును

న్యూఢిల్లీ, నవంబరు 26: డిసెంబరు 9 న ప్రారంభంకానున్న రాజ్యాంగ పరిషత్తు ప్రథమ సమావేశం ఒక పక్షంరోజుల పాటు జరగవచ్చును. అని నిన్న మీరట్‌లో జరిగిన ఏ. ఐ. సి. సి. సమావేశంలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సూచించాడు.

రాజ్యాంగ పరిషత్తుసభ ప్రథమ సమావేశానంతరం వాయిదాపడిన వెంటనే, ఏ. ఐ. సి. సి. ఢిల్లీలో సమావేశమై 25 సభ్యులతో కూడిన ఒక పెద్ద కమిటీని ఏర్పాటు చేస్తుంది. ఈ కమిటీ, రాజ్యాంగ పరిషత్తు వ్యవహారాలలో కాంగ్రెసు సభ్యులు ఏ విధంగా ప్రవర్తించవలసి దీ సూచిస్తూ, కొన్ని సూత్రములను తయారు చేస్తుంది.

బ్రిటిష్‌ప్రభుత్వ ధోరణి మారింది

ఢిల్లీ, నవంబర్ 26: ప్రస్తుతం కాంగ్రెసు అవలంబించిన ధోరణిని ముస్లింలీగు అవలంబించిన ధోరణిబట్టి ఇకతాత్కాలిక కేంద్రప్రభుత్వర్గం సమర్థంగానిచేయజాలదనిన్నీ, బ్రిటిషు రాజప్రతినిధి మంత్రివర్గము నిర్ణయించిన పథకము ననుసరించి నూతన రాజ్యాంగపరిషత్తు వారు నూతన భారత రాజ్యాంగ విధానమును తయారు చేయుటకు పూనుకొనజాలరనిన్నీ బ్రిటిష్ గవర్నమెంటువారు అభిప్రాయపడినట్లుగా తెలియుచున్నది. (గ్లోబ్)

ఇండొనీషియాతో హాలెండు ఒడంబడిక

డచ్చి పార్లమెంటు సమాలోచన

హేగ్, నవంబరు 26: ఇండొనీషియా జాతీయప్రభుత్వముతో డచ్చిప్రభుత్వము ఒడంబడిక చేసికొనుటమన్నూ "డచ్చి ఈస్టుయిండీసు దీవుల కొక సంయుక్త రాష్ట్ర ప్రభుత్వము" ఏర్పాటు చేయుటకున్ను 17 నిబంధనలు గల ముసాయిదా తయారు చేయబడినది. హాలండునుంచిడచ్చి ప్రభుత్వము తరపున ఒక రాయబారవర్గం ప్రొఫెసరు పిల్లైల్మ్ షెర్మర్ హార్నుగారి నాయకత్వమున ఈస్టుయిండీసు దీవులకు పంపబడెను. వారు అక్కడ సంప్రతింపులను పూర్తిచేసి ఒడంబడిక ముసాయిదాను తయారుచేసి హాలండుకు తిరిగివచ్చిరి. డచ్చిపార్లమెంటు తరపున పంపబడిన ఈ రాయబార వర్గముతో డచ్చిమంత్రివర్గము వారు యీ ముసాయిదానుగూర్చి సుదీర్ఘ వారం ఉదయం చర్చించెదరని నేను అధికార రీత్యా ప్రకటింపబడెను.

4 వేల యూదుల అక్రమ ప్రవేశం

హైఫా, నవంబరు 26: లోచిటా అనే నావమీద 4 వేలమంది యూదులు పాలస్తీనాలో ప్రవేశించుటకై వచ్చిరి. వీరు అక్రమంగా ప్రవేశిస్తున్నారు. బ్రిటిషు సైనికులతో ఒకగంటసేపు పోరాడిరి. 10 మంది బ్రిటిషు సైనికులు గాయపడిరి. వారిపై కన్నీటి వాయువును సైనికులు ప్రయోగించిరి.

ఈ చర్యలను అధిక్షేపిస్తూ నేటిరాత్రి హైఫాలోని 60 వేలమంది యూదులు 90 నిమిషములు సమ్మెచేసిరి. యూదులను దిగనివ్వనియెడల చాలా తీవ్రమైన ప్రతీకారములు జరుపబడునని కరపత్రములు బ్రిటిషు అధికారులను ఉద్దేశించి యూదులు పంచిపెట్టిరి.

ఈజిప్టు - ఇంగ్లాండు ఒడంబడిక

ఈజిప్టు పార్లమెంటులో ఆమోదము

కైరో, నవంబరు 26 ఈజిప్టు పార్లమెంటు శాలూకు దిగువసభయైన ప్రజాప్రతినిధిసభలోని సభ్యులు నేడు 4 గంటలసేపు అంతరంగిక సమాలోచన జరిపిరి

ఈ జిప్టు ఇంగ్లాండులమధ్య ఏర్పడవలసిన క్రొత్తఒడంబడిక విషయమై యీజిప్టు ప్రధానియైన సిద్కీపాషాగారిని బ్రిటిషు ప్రభుత్వముతో తిరిగి సంప్రతింపులను సాగించవలసినదిగాకోరుటకు నిశ్చయించిరి. (1)యీ జిప్టులో బ్రిటిషుసేనలు పూర్తిగా తొలగించబడవలెను (2) యీ జిప్టుసున్నూ సూడాను ఈజిప్టుకూ ఒక్కటే ప్రభుత్వము క్రింద ఉండవలెను. ఈరెండు కోరికలను సిద్ధింపచేయుటకై కొత్త ఒడంబడిక ఏర్పడవలెననియు తమ అభిప్రాయమును తెలియజేసిరి.

ప్రధానియైన సిద్కీపాషాగారు యీ సంప్రతింపులను సాగించవలెననియు వారియందు తమకు పరిపూర్ణ విశ్వాసము కలదనియు ఒక విశ్వాసప్రకటన తీర్మానము చేసిరి. 159 మందిచే యీ విశ్వాస ప్రకటన తీర్మానము ఆమోదింపబడుటచే తీర్మానము నెగ్గెను.

అంతకు పూర్వము ప్రధాని సిద్కీపాషాగారును విదేశాంగమంత్రి ఇబ్రహీం అబ్దుల్ హాదీపాషాగారు యీ ఒడంబడికనుగూర్చి జరిగిన వ్యవహారకాండను వివరిస్తూ తమ ప్రకటనలను సభవారియెదుట చదివిరి.

ప్రతిపక్ష పక్షసభ్యులు 62 మంది సభలోనుండి లేచి అధిక్షేపణార్థముగా వెడలిపోయిరి. సభ ఆరంభమైనప్పుడు 224 మంది హాజరై యుండిరి ముగ్గురు వోటు యివ్వలేదు. 40 మంది సభ్యులు సభకు హాజరుకాలేదు. వారు మర్యాదాపూర్వకపోయి యుండిరి.

సభ తిరిగి మంగళవారంనాడు సమావేశమగును.

గాంధిజీ పర్యటన

శ్రీరాంపూర్, నవంబరు 26 గాంధిజి తిరిగి ఇవాళ ఒక ముస్లిం ఇంటికి వెళ్లారు. గాంధీజీ తమఇంటికి రావడం మహాభాగ్యం అని ఇంటియజమాని అన్నాడు.

గాంధిజీ ఆ ఇంటివారితో చాలాసేపు ఇష్టాగోష్టి జరిపారు. ఆరుమాసకాలంకూడా అన్ని విషయాలూ చర్చించారు. తమకు ఏమీ ఆస్తిపాస్తులులేవనీ చాలా కష్టంమీద సంసారం గడుస్తూఉండనీ వారు గాంధిజీకి నివేదించారు. ఉన్నదాంతోనే తృప్తిచెంది ఇరుపక్షాలవారితో వారి మతేతరులకు వర్గమునకు చెందిన వారైనప్పటికి సభ్యతతో నుండవలసిందిగ సలహా ఇచ్చిరి.

ఆ కుటుంబానికి చెందిన ఇద్దరు కుర్రవాళ్లు కాలఅజార్ (నల్లజ్వరం)తో బాధపడుతూండిన్నారు. వారికి చికిత్సా సౌకర్యాలులేవు. ఈ సంగతి గాంధిజీకి చెప్పగా, చికిత్సచేయడానికి సుశీలానయ్యార్‌ను పంపుతానని చెప్పారు.

గాంధిజీ రామ్‌గంజ్ వెళ్లవలసి ఉన్నందున నిన్న ప్రార్థన సభజరగలేదు రామ్‌గంజ్‌నుండి తిరిగివచ్చేసరికి రాత్రి 12 గంటలైంది పండుకొనేసరికి 1 గంట అయింది.

కొలాబాలో పోలీసు కాల్పులు

నల్లురిచావు: పన్నెండుమందికి గాయాలు

బొంబాయి, నవంబరు 26 కొలాబా జిల్లా మహద్ తాలూకా జయిబ్రదక్ గ్రామములో దౌర్జన్యానికి సిద్ధమయిన, అల్లరిమూక మీద పోలీసులు తుపాకులు కాల్పవలసి వచ్చింది. కాల్పుల ఫలితముగా నల్లురు చనిపోయినారు. పన్నెండుమందికి గాయాలు అయినవి. ఆ అల్లరి మూకలో నాల్గువందలదాకా జనులు ఉంటారు. ఆ దుండగులు జయిబ్రదక్ గ్రామాన్ని ముట్టడించి ఒక ఇంటిని తగలబెట్టినారు అప్పుడు పోలీసువారు 34 పర్యాయములు తుపాకులు పేల్చవలసి వచ్చింది ఆ చుట్టుపక్కల గ్రామాలు నిర్మానుష్యము అయిపోయినవి. అక్కడ మిలటరి వారున్నూ, పోలీసులున్నూ బందోబస్తు కార్యక్రమాన్ని సాగిస్తూ ఉన్నారు.

భాషాప్రయుక్త రాష్ట్రవాదుల సభ

భాషాప్రయుక

కాశీం 22kt. రోల్డుగోల్డు

నగలవర్తకులు

నవీనపద్ధతులపైన శాస్త్రీయముగ తయారు చేయబడినవి. వన్నె, తళుకు, నాణ్యము నందు శుద్ధబంగారముతో సరిగాసాటును. కాశీం 22 కార్టు రోల్డుగోల్డునకు అసలు బంగారమునకు భేదము కనిపెట్టుట కష్టము. 5 సంలు గ్యారంటీ యివ్వబడును. కోరినవారికి క్యాటలాగు ఉచితముగా పంపబడును.

కాశీం బ్రదర్స్

192, చైనాబజారు రోడ్డు, మదరాసు

COPYRIGHT N.P.B.

లాల్‌జి గోధు & కంపెనీవారి

ఎల్.జి

ఇంగువను

WHEN BUYING ASAFOETIDA Specify L.G. the Mark of Quality

మార్కు గమనించి కొనుడు మోసపోకుడు

లాల్‌జి గోధు అండ్‌కో

పాకార్‌పేట, మదరాసు

వారి సొగసును మించిన శోభ

ఖటావ్ మెకన్జి

ప్రింటింగ్ & వీవింగ్ కం. లి.

ఖటావ్ వీవర్స్ అధికముగనున్నవి, రంగువేసినవి, మరియు మంచిచేయనవి.

బిబ్బా టైట్లా, బొంబాయి అలియాస్ లక్ష్మి బిల్డింగ్, అల్బర్ట్‌పైర్, పోర్టు, బొంబాయి.

మీ అదృష్టంలో ఏమి వ్రాసియున్నది?

మీరు వచ్చే సంవత్సరములోగా ఘటిస్తే శుభాశుభ సమాచారాలను అవి రానున్న సమయమున కంటే ముందే తెలుసుకోవలెనంటే నేడే వచ్చే కార్డుమీద మీయొక్క అడ్రసు, ఏదోవక పువ్వుయొక్క పేరు వ్రాసి పంపండి అంతే, ఇక మీకు జ్యోతిష విద్యాగణితానుసారం మీకు రానున్న పన్నెండునెలలలో కలిగే లాభ నష్టాలు, ఏ వ్యాపారంలో లాభమవుతుందో రూపాయలు ఎట్లా దొరుకుతవి, దినవృత్తి ఎప్పుడు దొరుకుతుంది, నౌకరీలో అభివృద్ధి, సతీపతులసౌఖ్యమూ, ఆరోగ్యం, వ్యాధి, దూరప్రయాణం, వ్యాజ్యం లేక పరీక్షలో సాఫల్యమూ, పెండ్లిగండ్లి, భూమి లేక ఆస్తి వలని సుఖము, ఎవరితోనైనా క్రొత్త స్నేహము, లేక లాభము, వ్యాపారం, లాటరీ లేక ఏ అజ్ఞాతవళంగానైనా ధనప్రాప్తి మొదలైన విషయాలను మీకార్డు చేరినతేదీ లగాయతూ వచ్చే సంవత్సరంలోపల ఘటిస్తేవాటినీ వివరంగా అరగా మాసక్రమముగా వర్షఫలమును వ్రాసి కేవలం ఒక్కరూపాయి పావలాకు వీ. పీ. ద్వారా పంపుతాము పోస్టుఖర్చు వేరు దురదృష్టాన్ని అదృష్టంగా మార్చుకోడానికి ఉపాయం కూడా వ్రాసి పంపుతాము అంచువల్ల వచ్చే కష్టాలను తప్పించుకోవచ్చును ఒక్కసారి పరీక్షచేయవలసినదే తెలుస్తుంది పేరు జ్యోతిషవిద్యలో ఎంతగట్టివాళ్లమైనదీ ఇది తప్పని ఋజువుచేస్తే ఇచ్చినకిమ్మత డబ్బు వాపసుచేస్తాం. 4 (2-69)

SAT NARAIN JOTISH ASHRAM, (A P M) Jullunder City.

తూ. కృ. జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

ప్రధాన కార్యదర్శిపై క్రమశిక్షణచర్యకు సిఫారసు

బందరు, నవంబరు 24: తూర్పు కృష్ణా జిల్లా కాంగ్రెస్ కార్యవర్గంవారు ఈ మధ్య ఇక్కడ సమావేశమై ఈ సంఘ ప్రధాన కార్యదర్శి తమ్మా నాగిరెడ్డిగారిపై క్రమశిక్షణ చర్య తీసుకొనవలెనని రాష్ట్ర సంఘానికి సిఫారసు చేస్తూ ఒక తీర్మానం చేశారు. నాగిరెడ్డిగారు తమకు ప్రమేయములేనిదే మినిట్సు పుస్తకములో కొన్ని కొట్టివేతలు సవరణలు చేశారని ఆగ్రహించి మాగంటి అంకినీడు గారు చేసిన ఫిర్యాదును పురస్కరించుకొని ఈ తీర్మానం చేశారు.

రాష్ట్రప్రభుత్వంవారు తమకు కాంగ్రెసు సంఘాలనుంచి వచ్చే విజ్ఞప్తులకూ, రాయబారాలకూ ఎక్కువ విలువ ఇచ్చి, పరిష్కారాలు చేస్తూండాలనీ, జమీందారులూ రైతులూ తగాదాలతో కోర్టుల కెక్కినప్పుడు వివాద భూములను బంజరులుగా వదలడం ఆహారోత్పత్తికి దెబ్బ కావున ఆ భూములను కౌనువాయితీగా పండిస్తున్న రైతుల స్వాధీనంచేసి వ్యవసాయం చేయించాలనీ, ఈమధ్య కురిసిన వర్షాలవల్ల కోతలు వెనుకపడ్డాయి కనక రైతులకుపయోగించేటట్లు బోనస్సు ఇచ్చే కాలం డిసెంబరు 31 వరకూ పొడిగించాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

స్థానికసంస్థల ఓటర్ల జాబితాలు తప్పులు అడకలుగా వున్నవని గుర్తిస్తూ, వివిధ ప్రదేశాలనుంచి సవరణ దరఖాస్తులు సేకరించి తమకు పంపవలెనని అధీనసంఘాలను కోరారు.

ఆంధ్ర మహాసభ స్థాయిసంఘ సమావేశం

ప్రస్తుత కార్యవర్గంయెడ విశ్వాస ప్రకటన

గుంటూరు, నవంబరు 24: ఆంధ్ర మహాసభ స్థాయిసంఘ ప్రత్యేక సమావేశం నిన్నను ఇక్కడ శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారి అధ్యక్షతను జరిగింది. దాదాపు 60 మంది సభ్యులు హాజరైనారు. ప్రస్తుత కార్యవర్గంయెడల విశ్వాసం ప్రకటించుటకే ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది.

ప్రారంభంలో శ్రీ గుమ్మడిదల నుబ్బారావుగారు ఈ సమావేశానికి కార్యవర్గ సభ్యులు కానివారు అధ్యక్షత వహించుట ఉచితమని సలహాఇచ్చారు. అధ్యక్షులు ఈ విషయమై సభవారి సమ్మతి తీసుకొనుటకు నిర్ణయించారు. ఓటింగులో హరిసర్వోత్తమరావుగారే అధ్యక్షత వహించాలని తేలింది.

తర్వాత సర్ విజయ, నడింపల్లి నరసింహారావుగార్ల రాజీనామాలనుగురించీ, తరువాత జరిగిన పుర యెన్నికలను గురించీ కొందరు ప్రధాన కార్యదర్శికి ప్రశ్నలు వేశారు. ప్రధాన కార్యదర్శి పున్నయ్య శాస్త్రిగారు ప్రత్యుత్తరమిస్తూ అంతా సక్రమంగానే జరిగిందనీ, మహాసభ సూత్రాలకు విరుద్ధంగా ఏమీ జరుగలేదనీ, కొండా వెంకటప్పయ్య పంతులుగారు మధ్యస్థుడిగా చేసిన పరిష్కారం తర్వాత ఇక ఎట్టి అభిప్రాయ భేదాలు లేక అందరూ కలసికట్టుగా మహాసభ కార్యక్రమం కొనసాగించవలెనని అన్నారు.

ఉన్నవ లక్ష్మీనారాయణ, నడింపల్లి లక్ష్మీనరసింహారావుగార్లు అందరూ ఆంధ్ర రాష్ట్ర సిద్ధిపరమ ప్రాప్యంగా పెట్టుకొని పనిచేయాలనీ, అభిప్రాయ భేదాలకు అవకాశ ప్రాధాన్యం ఇవ్వరాదనీ ఉద్బోధించారు.

తర్వాత, స్థాయిసంఘంవారు కార్యవర్గంలో విశ్వాసం వెలిపుచ్చవలెననీ, అప్పుడే కార్యవర్గం శక్తితో పనిచేయగలుగుతుందనీ కోరుతూ ప్రధాన కార్యదర్శి అధికార తీర్మానం ప్రతిపాదించారు. బోడూరి సత్యనారాయణరెడ్డిగారు బలపరిచారు. బోడూరి లక్ష్మీపతిగారు అసలు ఈతీర్మానము అవసరమో, కాదో కొండా వెంకటప్పయ్యపంతులుగారిని అడిగి తెలుసుకోవాలనీ అంతవరకు చర్చను వాయిదా వేయాలనీ సవరణ ప్రతిపాదించారు. సవరణ వీగిపోయింది. అసలు తీర్మానం నెగ్గింది. ఒక్కరుమాత్రమే ప్రతికూలంగా ఓటుచేశారు. (స్వ.వి.)

కార్మికోద్యమం: ప్రభుత్వ విధానం

బెజవాడ, నవంబరు 24: కార్మికోద్యమానికి హానికరంగా ఉన్న ప్రభుత్వవిధానాలకు నిరసన తెలిపే నిమిత్తం డిసెంబరు 1-న కార్మిక సంఘాలన్నీ సభలుజరిపి, తీర్మానాలు చేయాలని ఆంధ్రరాష్ట్ర ట్రేడుయూనియన్ కాన్సిలు అధ్యక్షుడు సి. వి. కె. రావుగారు ప్రకటిస్తున్నారు.

వరంగల్ జిల్లాలో ఆహారసప్లై హెచ్చింపు

వరంగల్, నవంబరు 22: ఈ తాలూకా ఆంధ్రమహాసభకు చెందిన గుండవరపు హనుమంతరావుగారు ఇట్లు వ్రాస్తున్నారు: వరంగల్ చుట్టుపట్ల గ్రామాల రైతులు నాగలికట్టులు, బట్ట, జొన్నలు మొదలైన జీవితావసర వస్తువులులేక యమబాధలు పడుతున్నారు. పిటిషిదారుగా, గ్రామ పట్వారీలు లెవీధాన్యపు వసూళ్ల డబ్బు యివ్వక, జెట్టిచేయించుకొని, భూములను అక్రమంగా స్వాధీనం చేసుకుని రైతులను పీడ్చి పిప్పిచేస్తున్నారు.

గ్రామ రైతాంగం అధికారులతో ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితమేమీ కనబడలేదు.

మొన్న 19-న చుట్టుపట్ల పది గ్రామాల నుంచి రైతులువచ్చి వరంగల్‌లో ప్రదర్శనం జరిపారు. 500 మంది ప్రదర్శనంలో పాల్గొన్నారు.

జిల్లా ప్రధాన అధికారులు లేనందున రైతులు తహశీలుదారువద్దకు వెళ్ళారు. రైతాంగపు ఉత్సాహం, ఐక్యతా జూచి తహశీలుదారు వెంటనే మడికొండ గ్రామానికి 150 బస్తాల నుంచి 350 బస్తాలకు జొన్నలు, 5,000 కర్రుం సప్లయి కు హుకుం జారీచేశాడు. ఆవిధంగానే పోడిశపల్లి, ఉనికిచర్ల, తిమ్మాపురం, మామునూరు గ్రామాలకుకూడా కోటాలను హెచ్చించాడు. మలకపల్లి పట్వారీని సస్పెండుచేశాడు. మడికొండ చెరువులోని నీళ్లను తీసి పంటపొలాలకు కూడదని ఆర్డరు పంపాడు.

రంగాయపల్లె రైతులకు జరిగిన అన్యాయం

కడప, నవంబరు 20: కడపజిల్లా కాంగ్రెసుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ గుత్తా వెంకట్రామనాయుడు, జిల్లా కిసాన్ కాంగ్రెసు నాయకులు శ్రీ వి. హనుమంతు నాయుడుగార లీ క్రింది ప్రకటన చేయుచున్నారు.

"రాజంపేట తాలూకా, రంగాయపల్లె గ్రామ రైతులు, 1946 మార్చి, ఏప్రిల్ నెలలలో సాగుచేసిన 150 యెకరముల మాగాణి పైరుకు, న్యాయంగా రావలసిన బోనసు, స్థానిక రెవిన్యూ అధికారులు యివ్వలేదు. సదరు పైర జూన్, జులై నెలలలో కటావణియైయుండెను.

ఇదేకారులో సాగుచేసిన భూములకు, సిద్ధంగటం తాలూకా, యల్లంపేట రైతులకు, ఎ 1 టికి రు 15/-లు బోనసు ఇవ్వబడినది.

స్థానిక గ్రామోద్యోగుల వుదాసీనతవలననో, మరెందువలననోగాని, రంగాయపల్లె గ్రామీణులకు బోనసు రాలేదు

ఈవిషయమై, ప్రభుత్వం వెంటనే చర్యతీసికొని, యీ లోపానికి కారకులైనవారిపై తగుచర్య తీసికొని, రైతులకు రావలసిన బోనసు వెంటనే యిప్పించవలెనని కోరుచున్నాము."

గురుజాడ అప్పారావు, ధర్మవరం-కృష్ణమాచార్యులుగార్ల వర్ధంతి

బెజవాడ, నవంబరు 24: ఆంధ్రసాహిత్యాభ్యుదయానికీ, ఆంధ్ర నాటకరంగానికీ అమూల్యమయిన సేవచేసిన గురజాడ అప్పారావు, ధర్మవరం కృష్ణమాచార్యులుగార్ల వర్ధంతి ఉత్సవం ఆంధ్రదేశమంతటా ఈనెల 30 వ తేదీన జరుపవలెనని ఆంధ్ర అభ్యుదయ రచయితల సంఘం కార్యదర్శి చదలవాడ పిచ్చయ్యగారు ప్రకటించారు.

హరిజన విద్యార్థి వసతిగృహంలో ఖాదీ పరిశ్రమ

గురజాల, నవంబరు 24: స్థానిక హరిజన విద్యార్థి వసతిగృహంలో గడచిన వారం శ్రీ బి. ఎస్. మూర్తిగారు ఖాదీపరిశ్రమ ప్రారంభోత్సవం జరిపారు. ఈసందర్భంలో శ్రీ మూర్తిగారు ప్రభుత్వ ఖాదీ ప్రణాళికనుగురించి వివరంగా తెలుపుతూ ఉపన్యసించారు.

కీ. శే. ఇపటూరి బుచ్చిసోమన్నగారి స్మారక భవనం

విజయనగరం, నవం 24: కీ॥ శే॥ ఇపటూరి బుచ్చిసోమన్న అయ్యవారి స్మారకచిహ్నంగా వారి శిష్యులు శ్రీ పెంటపాటి లక్ష్మణస్వామి, సత్యనారాయణమూర్తిగార్లు ఇక్కడి ఓరుగంటివారి తోటలో కట్టించిన 'శ్రీ బుచ్చిసోమేశ్వరనిలయం' ప్రతిష్ఠోత్సవం ఈనెల మొదటివారంలో శ్రీ పసుమర్తి వీరభద్రస్వామిగారి అధ్వర్యాన జరిగింది. సోమన్న అయ్యవారు వారి సతీమణి స్మారకచిహ్నముగా లోగడ కట్టించిన 'శ్రీ బుచ్చిసోమేశ్వర భవనము' నకు పూర్వభాగముననే ఈభవనమున్నది. ఆరంభుక శైవమహాజనులు ధర్మకర్త అనుమతితో ఈభవనములో బసచేయవచ్చును. ధర్మకర్త శ్రీ ఇపటూరి అన్నపూర్ణేశ్వరరావుగారు, లింగధారిపేట, విజయనగరం.

టెండరు నోటీసు సవరణ

రీచివారీగా విశాఖపట్టణం అనంతగిరి అరకురోడు 74/0 నుండి 79/2 మైళ్ల వరకు మెటల్ పర్ఫేసు చేయుటకు టెండర్లు తీసికొను ఆఖరు తేది 28-11-46 నుండి 5-12-46 వరకు హెచ్చింపబడినది. పెట్టు 1-కి రు 1/-చొరున చెల్లించి, విశాఖపట్టణంలోని, హైవేస్, డివిజనల్ యింజనీరుగారి నుండి దరఖాస్తు ద్వారా షెడ్యూల్సు పొందవచ్చును. టెండర్లు రీచివారిగా పంపవలెను. ప్రతి రీచికి పంపవలసిన ధరావతు సొమ్ము డిపాజిటు గురించిన వివరములను విశాఖపట్టణములోని హైవేస్, డివిజనల్ యింజనీరుగారి నుండి తెలిసికొనవచ్చును.

(సం.) మహమ్మద్ షరీలి,
డివిజనల్ యింజనీరు,
హైవేస్, విశాఖపట్టణం.

టెండరు

గుంటూరు మ్యునిసిపాలిటీలోని బ్లాక్ టాక్ రోడ్లకు—వేయించు కోటు (Wearing coat) వేయుటకు, క్రింది పంతకముదారులకు, 12-12-1946 సాయంత్రము 4 గంటలకు పూర్వము చేరునట్లుగ, నిర్ణీతఫారములలో సీలుచేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. గుంటూరు మునిసిపల్ కాన్సిల్ వారిచే వారివద్ద నిలవలోనుండి సరఫరాచేయబడు బిటుమెన్ (Bitumen) ఖరీదు కలుపుకొనకుండ మొత్తము పని విలువ రూ. 56,000 లు. టెండరుదరఖాస్తుతో రూ. 1,400-0-0 ధరావతు పంపవలెను. ఆక్షేపణరోజులలో మునిసిపల్ ఇంజనీరుగారి ఆక్షేపణందు ఉదయము 11 గంటలు, సాయంత్రము 5 గంటలకు మధ్య, కంట్రాక్టు డాక్యుమెంట్లు చూచి కొనవచ్చును. క్రింది పంతకముదారుకు ఒకరూపాయి చెల్లించి వానిని బడయవచ్చును.

కమిషనర్.
గుంటూరు మునిసిపాలిటీ.

YOUR Annual directions FOR 1947

10 PAGES

BASED ON YOUR BIRTH SIGN. YOUR READING GIVES MONTHLY & WEEKLY FORECASTS WITH ACTUAL EVENTS AND EXACT DATES ON YOUR.... PROFESSION - FINANCE - HEALTH - HOME - LOVE - MARRIAGE - TRAVELS - LUCKY DAYS - NUMBERS - COLOURS - STONES ETC., WITH MOONTABLE GUIDE FOR EVERY DAY OF 1947 NEATLY PRINTED

PRICE Rs. 3 ONLY BY M.O. OR V.P.

Send your birth date to PROF. SEKHAR ELLORE

డెంటానిక్

విషనివారకమగు పండ్లపొడి

నిత్యవాడుకకు శ్రేష్ఠమయినది.



పండ్లను మెరుగుపరచును, చిగుళ్లకు బలమొసగును, నోటినిశుభ్రపరచును, నోరు మంచి వాసనగా నుండును.

BENGAL CHEMICAL
Calcutta : : Bombay
ఏజంట్లు: ఎ. దేవాయి గౌండర్ అండ్ కో, 41, బందరువీధి, మద్రాసు.

కార్మినో

చాల సంరక్షణి



శిశువులకు కలుగు మలబద్ధకము, విరుగుడు, అతి యాయాసము, కాస్టా, వ్రణము, యీర్ష్యలు, బేధి వంటి రోగములను నివారించుచున్నది. దంతోత్పత్తిని సుఖవంతముగా జేయుచున్నది. విద్యలను బలాధ్యలుగావు, కార్యవంతులుగాను చేయుచున్నది.

అన్ని ఆసుపత్రులు అనగా 1

పుస్తకము ఉచితము

అమ్మకాలు—ది కార్టర్ కేంద్ర అండ్ కెమికల్ తపాలుపెట్టె, 250, మద్రాసు

స్టాకిస్టులు—నాథా అండు కంపెని, మద్రాసు

ఇతర మార్కెట్లలో అన్ని మందులవర్తకులు దొరుకును.

70 సం॥ ఈడులోగూడ దేహ దార్ఢ్యత

కీళ్లనొప్పులతోబాధ పడిన తరువాత

కృష్చెన్ సాల్ట్సు క్రొత్తమనిషిగా చేసినది

ఒకప్పుడు తన తండ్రి కీళ్లవాతంతో నడవలేకుండా పోయెనని కూకురు వ్రాస్తున్నది. వయసు డెబ్బయి యేండ్లయినప్పటికి, కృష్చెన్ తీసికొన్న తరువాత అతడు తిరిగి కోలుకొనెను. ఇపుడు కుటుంబమంతా కీళ్ళ వాతంనుంచి విముక్తిచెందినారు.

"నేను నాభర్త, కీళ్లవాతంకోసం, కృష్చెన్ సాల్ట్సు కొన్ని నెలలుమాత్ర మేతీసికొన్నాము. నా తండ్రి మాత్రం యేండ్లతరబడి కృష్చెన్ తీసికొంటున్నాడు. అది లేకుండ వుండలేడు. దాన్ని వాడకముందు అతను కీళ్ళవాతంతో మంచం పట్టాడు. ఎన్ని చికిత్సలుచేసినా ప్రయోజనం లేకపోయింది. కృష్చెన్ అతనిని కొత్త మనిషిగా చేసింది. వయసు డెబ్బయి అయినప్పటికి మంచి ఆరోగ్యంగా వున్నాడు. (శ్రీమతి) ఎఫ్. జి.

